# Priority Primary Care Centres (ప్రాథమిక సంరక్షణ ప్రాధాన్యతా కేంద్రాలు)

**OFFICIAL**
**Telugu | తెలుగు**

- మీరు అత్యవసరంగా వైద్యుడిని చూడాలా?
- Priority Primary Care Centres - PPCCs (ప్రాథమిక సంరక్షణ ప్రాధాన్యతా కేంద్రాలు - పి పి సి సిలు), గాయాలు లేదా అనారోగ్యంతో బాధపడుతున్న వారెవరికైనా అత్యవసర చికిత్స ఉచితంగా అందిస్తాయి.
- ఆసుపత్రి అత్యవసర విభాగంలో కంటే త్వరగా అవసరమైన చికిత్సను పొందడానికి పి పి సి సి వైద్యులు మీకు సహాయం చేస్తారు.
- వారు తేలికపాటి అంటువ్యాధులు, కొద్దిగా కాలిన గాయాలు, బెణుకులు లేదా విరిగిన ఎముకలు వంటి పరిస్థితులకు చికిత్స చేయవచ్చు.
- మీకు తీవ్రమైన గాయం లేదా అనారోగ్యం ఉంటే, మూడు సున్నాలకి (000) ఫోను చేయండి.
- మీకు అత్యవసర సంరక్షణ అవసరం లేకపోతే, మీ సాధారణ వైద్యునితో సంప్రదించటానికి సమయము తీసుకోండి.
- పి పి సి సి సేవల్లో వ్యాధి నిర్ణయ పరీక్షలు, ఎక్స్‌రేలు మరియు ఔషధ శాల ఉన్నాయి.
- పి పి సి సి సేవలు మెడికేర్ కార్డ్ వున్నా లేకున్నా అందరికీ ఉచితం.
- పి పి సి సిలు వారంలో ఏడు రోజులు పొడిగించిన సమయం తెరిచి ఉంటాయి.
- మీకు అపాయింట్‌మెంట్ అవసరం లేదు.
- విక్టోరియా అంతటా పి పి సి సిలు తెరవబడుతున్నాయి.
- వాటి ప్రదేశాలు మరియు మరింత సమాచారం కోసం బెటర్ హెల్త్ ఛానెల్‌ని సందర్శించండి: www.betterhealth.vic.gov.au/health/servicesandsupport/priority-primary-care-centres
- పి పి సి సిలలో భాష్యకారులు అందుబాటులో ఉంటారు. అనువాద మరియు భాష్యకారుల సేవల సంస్థ టి ఐ ఎస్ నేషనల్ కొరకు 131 450 కి ఫోను చేయండి.